క్లుప్తంగా

బాలల సంరక్షణపై అవగాహన



అలంపూర్ రూరల్: బాలలు అందరు సురక్షిత వాతావరంలో పెరగాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురేష్ హాజరై మాట్లాడారు.. రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కోసం బాలరక్ష భవనం ఏర్పాటు చేశారని, బాలరక్ష భవన్ అందించే సేవలు గురించి వివరించారు. బాలలు ఎవరి నుంచి అయిన వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే 100 లేదా 1098కి ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ భాషా, హెల్త్ అసిస్టెంట్ దేవమ్మ, పద్మ, చిట్టెమ్మ, నవీన్, హెచ్ఎం సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



అయిజ: కోనో కార్పస్ మొక్కలతో వాతావరణ కాలుష్యం ఏర్పడతుందని మొక్కలు తెలగించాలని బీజేపీ నాయకులు కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, లక్ష్మణాచారి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు సన్మానం



అలంపూర్ : పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన నూతన కమిటీ సభ్యులను శుక్రవారం సన్మానించారు. నిత్య అన్నదాన సత్రం కమిటీ అధ్యక్షుడు చిలుకూరి రమేష్ గుప్తా ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ మేరకు.. దేవస్థాన కమిటీ అధ్యక్షుడు చిలుకూరి వేణయ్య, ఇల్లూరి వెంకట్రామయ్య శెట్టి, కో-శాధికారి రమేష్ గుప్తా, శ్రీధర్, మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు వరలక్ష్మమ్మను శాలువాతో సత్కరించారు. నూతన కమిటీ సభ్యులు దేవస్థానం అభివృద్ధి తోపాటు నిత్యన్నదాన సత్రం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కేకే సత్యం, వేముల కృష్ణమూర్తి, కట్టాకుమార్, ఫణిభూషణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఎస్ఐ బదిలీ

గద్వాల క్రైం: గద్వాల పట్టణ ఎస్ఐ శ్రీనివాస్‌ను బదిలీచేస్తేనట్లు శుక్రవారం సాయంత్రం పోలీసుశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీరి స్థానంలో వీఆర్‌లో ఉన్న కళ్యాణ్‌కుమార్‌ను పట్టణ ఎస్ఐగా బదిలీ చేశారు. త్వరలో పట్టణ ఎస్ఐగా కళ్యాణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఎస్ఐగా బాధ్యతల స్వీకరణ

అలంపూర్ : మండల ఎస్ఐగా వెంకటస్వామి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వనపర్తి జిల్లా కేంద్రంలో వీర్‌లో ఉన్న వెంకటస్వామిని అలంపూర్ ఎస్ఐగా ఈ నెల 17న ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఆయన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

ఎస్ఐగా నందికర్

మల్దకల్: మండల ఎస్ఐగా నందికర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సురేష్‌గౌడ్ ఇటీవలే బదిలీపై ఖిల్లాఘనపూర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో వీపనగండ్లలో పనిచేస్తున్న నందికర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ నందికర్‌కు మల్దకల్ పోలీసులు స్వాగతం పలికారు.

తహసీల్దార్‌గా హరికృష్ణ

ఉండవెల్లి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ సలీముద్దీన్‌ను కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేసినట్లు తెలిపారు. ఆయన స్థానంలో రాజోలి మండలంలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ హరికృష్ణను ఉండవెల్లి మండలానికి బదిలీ చేయడంతో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో డీటీ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

ఎర్రవల్లి: మండల తహసీల్దార్ శుక్రవారం నరేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు.. మండల కాంగ్రెస్ నాయకులు తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేలను అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పోతురాజు సోమనాద్రి, ఎల్కూరు శ్రీను, వెంకటేష్ ఉన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



మల్దకల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

మల్దకల్/కేటీదొడ్డి/గట్టు/ధరూర్: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక రైతువేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళలకు మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ మేరకు.. మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, రూ.2లక్షల రుణమాఫీ వంటి వాటిని అమలు చేసిందన్నారు. శుక్రవారం మల్దకల్ రైతు వేదికలో శక్తి మదర్, చైల్డ్ ఆస్పత్రి, బిగ్ టీవీ ఛానల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత క్యాంప్ శిబిరాన్ని ఎమ్మెల్యే బండ్ల ప్రారంభించి మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించి వారి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాన్నారు. అలాగే కేటీదొడ్డి, గట్టు, ధరూర్ మండలంలోని లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఆయా కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కాంతమ్మ, తహసీల్దార్ జుబేర్ అహ్మద్, ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీచైర్మన్ బండాని భాస్కర్, మార్కెట్‌యార్డు చైర్మన్ కుర్వ నల్ల హన్మంతు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, ఎంపీడీఓ చెన్నయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, తిమ్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విక్రమసింహారెడ్డి, సత్యారెడ్డి, రమేష్, రెడ్డి డీఆర్ విజయ్ కుమార్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహం అవసరం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కళంధర్‌బాష

గద్వాలటౌన్: పోటీ ప్రపంచంలో విద్యార్థులను ప్రోత్సహించినప్పుడే మరింత ముందుకు వెళ్తారని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలంధర్‌బాష అన్నారు. శుక్రవారం స్థానిక ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో వెల్‌కం పార్టీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థికి విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఉన్నత లక్ష్యాలతో సమాజానికి ఉపయోగపడే రంగాలను ఎంచుకొని రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీపతినాయుడు, చంద్రమోహన్, రాధిక, సత్యన్న, సురేందర్, నాగభూషణం పాల్గొన్నారు.

అర్థమయ్యే రీతిలో బోధించాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్

మల్దకల్: తరగతి గదిలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్, నోడల్ అధికారి నరేష్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.. విద్యార్థులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు పరమన్న, పద్మావతి, వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్యను సందర్శించిన డీఆర్‌డీఓ



మనో విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన డీఆర్‌డీఓ నర్సింహులు

ధరూరు: మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్యతో పాటు ఎస్‌హెచ్‌సీ మనో విజ్ఞాన కేంద్రాన్ని శుక్రవారం డీఆర్‌డీఓ నర్సింహులు సందర్శించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం శోభారాణి, పాటు మనో విజ్ఞాన కేంద్రం సీఆర్‌పీ రోజాలతో మాట్లాడి.. ఇక్కడి యాక్టివిటీస్‌ను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎన్ని స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి.. వాటిలో ఎన్ని సంఘాలను రుణాలు ఇప్పించడం జరిగిందనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘాల విషయంలో ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకోవాలని, సీసీలు గ్రామాల్లో సంఘాల సభ్యులకు నెలనెలా సమావేశాలు పెట్టుకుని వివరించాలన్నారు. కార్యక్రమంలో సీసీలు నవీన్, జయరాజ్, శేఖర్, రాములు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషిచేయాలి



సభ్యత్వ నమోదులో పాల్గొన్న నాయకులు

మల్దకల్: బీజేపీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని అమరవాయిలో సభ్యత్వనమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.. ప్రధాని మోదీ దేశ ప్రజల అభివృద్ధికోసం చేపడుతున్న పథకాలు సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివారెడ్డి, పాల్వాయి రాముడు, మురళీధర్ రెడ్డి, విజయలక్ష్మి, తిమ్మన్న, లాజర్, తిరుపతిరెడ్డి, పెద్ద మొగిలన్న, తిమ్మప్ప పాల్గొన్నారు.

స్వచ్ఛతలో పాలు పంచుకోండి

శాంతినగర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్చత హీ సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందామని కమిషనర్ లక్ష్మారెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వడ్డేపల్లి పురపాలిక పరిధిలోని హెచ్‌పీ గ్యాస్ కార్యాలయ సమీపంలోని ఖాళీ స్థలంలో మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులచే స్వచ్చత ప్రతిజ్ఞ, హ్యూమన్ చైన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సిబ్బంది, డిగ్రీకళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మానవపాడు: సీజనల్ వ్యాధులకు అడ్డుకట్టవేసి ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలని ఆరోగ్య సూపర్‌వైజర్ చంద్రన్న తెలిపారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పరిసరాలను పరిశీలించారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడారు.. దోమల నివారణకు ప్రతి శుక్రవారం ఫ్రైడే నిర్వహిస్తామన్నారు. నీరునిల్వ ఉన్నచోట దోమలు నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల్లో కుంకుమార్చన

ఎర్రవల్లి: బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శుక్రవారం అర్చకులు అభిషేకం, కుంకుమార్చన పూజలు చేశారు. ఈ మేరకు.. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయలుకొట్టి ప్రత్యేక పూజలు చేసి వారి మొక్కులు తీర్చుకున్నారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అలంపూర్: ఈ నెల 21న విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ సయ్యద్ చిన్న మక్బుల్, ఏఈ సత్తార్ బాష ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ జల్లాపురం సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్‌లైన్‌ల కింద శిథిలావస్థకు చేరిన విద్యుత్‌స్తంభాలు తొలగించే పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దీంతో పల్లెపాడు, చందూరు, బోరవెల్లి గ్రామాలకు ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులుసహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గద్వాల అర్బన్: నేడు విద్యుత్ సరఫరాలో తాత్కలిక అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ టౌన్ ఏఈ శివకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని స్తంభాలను మార్చడం, చెట్ల కొమ్మలను తొలగించనున్న నేపథ్యంలో ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు జిల్లా కేంద్రంలోని ఆయా కాలనీలకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కళాశాలలో ప్రేరణ తరగతులు



అయిజ: ప్రభుత్వ జూనియర్ కళాశాలతోపాటు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి సైకాలజిస్ట్ శ్రీనివాస్, మోటివేషనల్ స్పీకర్ రవీంద్ర ధీర హాజరైయ్యారు. ఈమేరకు.. స్టడీస్ స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ అనే అంశాలపై ప్రేరణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం కావాలి, గుర్తించుకున్న విషయాలను ఏవిధంగా ప్రదర్శించాలి అనే అంశాలపై పలు సూచనలు చేశారు. కళాశాల అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధరూరు: మండల పరిధిలోని చింతరేవుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సురేష్ చిన్నమ్మ శుక్రవారం మృతిచెందడంతో మండల మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు సీసల్ వెంకట్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈమేరకు.. ఆమె మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మధుసూదన్‌బాబు, పెద్దపల్లి రాజశేఖర్‌రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్‌గౌడ్, నర్సింహులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యకులపై కేసునమోదు

గద్వాల క్రైం: ఓ మతంపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వాఖ్యలు చేసిన వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. సామాజిక మాధ్యమాలైన వాట్సాప్ గ్రూప్‌లో గత రెండురోజుల క్రితం ఓ మతంపై తీవ్ర అసభ్య పదజాలంతో అనుచిత వాఖ్యలను పోస్టు చేశాడు. శాంతియుత వాతవారణం, స్నేహ పూర్వకంగా ఉండాల్సిన క్రమంలో ఇలాంటి వాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో ప్రచురణ కావడంపై లక్ష్మణ్, నాగరాజు,మధుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

ఆత్మకూర్: భక్తిపారవశ్యంతో గణనాథుడి నిమజ్జనాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. మండలంలోని పిన్నంచర్ల, జూరాల గ్రామాలతో పాటు, స్థానిక వినాయకనగర్, వడ్డెర వీధి, బీసీ కాలనీల్లో ప్రతిష్టించిన గణపయ్యలకు 14 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. మహిళల కోలాటం విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన ర్యాలీలో వేలాదిగా పాల్గొన్నారు. ఎస్ఐ నరేందర్ ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.

ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు



సమీక్షను నిర్వహిస్తున్న జెడ్పీ సీఈఓ కాంతమ్మ

గట్టు: గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కార్యదర్శులు అందుబాటులో ఉంటూ చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈఓ కాంతమ్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాయంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ రోజు వారి కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి రోజు చెత్తను సేకరించి, డంపింగ్ యార్డుకు తరలించడం, యార్డు నిర్వహణ, చెత్తనుంచి ఎరువు తయారి పనులు నిరంతరం జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. స్వచ్చతా హీ సేవా కార్యక్రమాలు రోజువారిగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, ఎంపీడీఓ రవికుమార్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు పనిచేయండి



దుస్తులు పంపిణీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ నర్సింగ రావు

అయిజ: అన్నిశాఖల అధికారులు నిబంధనల మేరకు పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపురంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆయన ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించాలని, విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే గుడిదొడ్డిలో పండ్ల తోటలను పరిశీలించారు. పండ్ల తోటలను సాగు చేసే రైతులకు సబ్సిడీ పరికరాలు అందించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం అన్నపూర్ణ, ఏపీఓ రాకేష్ లాలూనాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ జనార్ధన్, ఏఎసీసీ చైర్మన్ మాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సబ్సిడీ పత్రాల పంపిణీ



పత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

ఎర్రవల్లి: ఇటిక్యాల మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం లబ్ధిదారులకు రూ.500 సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ మేరకు.. పుటాన్‌దొడ్డిలో మండలాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ మహాలక్ష్మి పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు సిరాజ్, జాకీర్, బీచుపల్లి, యోహాన్, వీరన్న, రాముడు, పాపన్న, ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

సకాలంలో రుణాలు అందించాలి

మానవపాడు: రుణమాఫీ అయిన రైతులకు సకాలంలో రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని డీసీఓ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. కంప్యూటర్‌నందులో రుణమాఫీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రుణమాఫీ పేర్లు తప్పొఒప్పులను సరిచేసి వారి వివరాలను ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఆడిట్ రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సీఈఓ ప్రభాకర్‌నాయుడు, విజయ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

అయిజ: విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలందించేందుకు ఎప్పటికప్పుడు మరమ్మతు చేపడుతామని డీఈ శేషగిరి రావు అన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడారు.. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని తెలిపారు. ఆ సమయంలో తాత్కాలిక ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారని పేర్కొన్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ రావడంతో దార్ని ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడీఈలు గోవిందు, నాగరాజు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లాబీసీ సంక్షేమాధికారి, మండల ప్రత్యేకాధికారి బీరం సుబ్బారెడ్డి, తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ సుజాత, ఎంపీఓ శ్రీరాంరెడ్డి అన్నారు. జిల్లాకలెక్టరు ఆదర్శ్ సురభీ ఆదేశాలమేరకు శుక్రవారం డ్రైడే ఫ్రైడే, స్వచ్చతహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలపరిధిలోని గ్రామాల్లో ముమ్మరంగా పారుశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

ముమ్మరంగా పారుశుద్ధ్య కార్యక్రమాలు

మున్సిపాలిటీ కేంద్రకమైన ఆత్మకూర్ పట్టణంలోని 3 వ వార్డులో కౌన్సిలర్ అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే, స్వచ్చతహీసేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు, స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్‌లు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి ముమ్మరంగా పారుశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డుల అధికారులు, పుర సిబ్బంది ఉన్నారు.

వినతిపత్రం అందజేత



వినతి పత్రం అందిస్తున్న నాయకులు

గద్వాల అర్బన్: కార్మికులకు సంక్షేమబోర్డు ద్వారా అమలు చేస్తున్న ప్రమాద, సాధారణ మరణాలు, పాక్షిక అంగవైకల్యానికి సంబంధించిన సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్లను అప్పజెప్పొద్దని కార్మికుల ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏఓ వీరభద్రప్పకు వినతిపత్రం అందజేశారు. సీతారాములు, జయన్న, రామకృష్ణ, రాముడు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి



మధ్యాహ్న భోజనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఆత్మకూర్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. శుక్రవారం పీడీఎస్‌యూ నాయకులు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. రూ. 95 లక్షలతో ప్రారంభించిన మన ఊరు మనబడిలో కార్యక్రమంలో భాగంగా నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలని, తాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో శివశంకర్, మణికంఠ, సంజీవ్, విద్యార్థులు పాల్గొన్నారు.